క్రిస్మస్ కార్నివాల్ శాంతిర్యాలీ

క్రిస్మస్ వేడుకల్లో భాగంగా సోమవారం రాంనగర్ సీఎస్ఐ వెస్లీ చర్చి కమిటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ కార్నివాల్-2023 పేరిట శాంతి ర్యాలీ నిర్వహించారు. వెస్లీ చర్చి నుంచి ప్రారంభమైన ర్యాలీ గోల్కొండ చౌరస్తా, ఆర్టీసీ క్రాస్ రోడ్, దాయర మార్కెట్ మీదుగా ముషీరాబాద్ వరకు సాగింది. ఈ ర్యాలీని సీఎస్ఐ చర్చి కోశాధికారి డాక్టర్ విమల్ సుకుమార్ ప్రారంభించగా శాంతాక్లాజ్ వేషధారణలు ఆకట్టుకున్నాయి. సీఎస్ఐ కార్య దర్శులు దీనదయాల్, స్టీఫెన్స్‌కుమార్ పాల్గొన్నారు. -ముషీరాబాద్, డిసెంబర్ 18:

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ పండుగ ప్రేమకు చిహ్నంగా భావిస్తారని డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్, కృష్ణవేణి అన్నారు. సోమవారం ఇందిరాపార్కులో డాక్టర్ హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. -కవాడిగూడ, డిసెంబర్ 18:

అంబర్‌పేటను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- నింబోలి అడ్డాలో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం

డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్,కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్

కాచిగూడ,డిసెంబర్ 18: కాచిగూడ డివిజన్‌లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. జనాభా అవసరాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అంబర్‌పేట నియోజకవర్గంలో డ్రైనేజీ పైప్‌లైన్ల సమస్యలను పట్టించుకోలేక పోవడంతో ప్రస్తుతం అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని మండిపడ్డారు. నింబోలిఅడ్డాలోని లాల్‌బహదూర్ స్కూల్ సమీపంలోరూ.25 లక్షలతో నూతన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను సోమవారం కాచిగూడ కార్పొటర్ ఉమా రమేశ్‌యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే కాలేరు ప్రారంభించారు. అనంతరం నింబోలిఅడ్డాలోని పలు బస్తీలలో ఎమ్మెల్యే పర్యటించి స్థానిక ప్రజల నుంచి పలు సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ ప్రజల సహకారంతో అంబర్‌పేటను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని అన్ని బస్తీ, కాలనీలలో తాగునీటి,డ్రైనేజీ పైప్‌లైన్,రోడ్లను వేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లో స్థానికులను ప్రధానంగా వేధిస్తున్న నీటి కాలుష్య సమస్య శాశ్వత పరిష్కారంతో పాటు బస్తీ,కాలనీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సౌకర్యార్థం నియోజకవర్గంలో డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించామని తెలిపారు. డీజీఎం సన్యాసిరావు,ఏఈ భావన, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్‌యాదవ్,డివిజన్ అధ్యక్షుడు ఎర్ర బీష్మాదేవ్, కన్నె రమేశ్‌యాదవ్,ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, కృష్ణాగౌడ్, సదానంద్, పట్లూరి సతీశ్, శ్రీకాంత్ ముదిరాజ్, రమేశ్, సుభాశ్‌పటేల్, ప్రతిభ, సరిత,అశోక్, సత్యనారాయణ, బబ్లూ, ఆంటోని, శ్రీకాంత్‌యాదవ్, మహేశ్‌కుమార్, సంతోశ్, భీమ్‌రాజ్, రవియాదవ్ పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు శుభాకాంక్షలు

బడ్జెట్‌లో బీసీలకు రూ. 20వేల కోట్లు కేటాయించి ఆర్థిక సహాయం చేసి కుల వృత్తులను ప్రోత్సహించాలని కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాల్‌రాజ్ గౌడ్‌మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను కోరారు. సోమవారం సెక్రటేరియట్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాల్‌రాజ్ గౌడ్ కమిటీ సభ్యులు, గౌడజన హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు యెలికట్టె విజయ్‌కుమార్ గౌడ్, కేషం నాగరా జుగౌడ్, బండి సాయన్న గౌడ్‌లతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. -చిక్కడపల్లి,డిసెంబర్18 :

ఎమ్మెల్యే కాలేరుకు వెంకటేశ్‌కు...

నియోజకవర్గంలోని పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో విజయం సాధించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు అంబర్‌పేట ప్రజలు రెండోసారి పట్టం కట్టారని బీఆర్ఎస్ నాయకుడు ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి అన్నారు. కాలేరు వెంకటేశ్ ఎమ్మెల్యేగా రెండోసారి అత్యధిక మెజార్టీతో గెలిచి, మొదటిసారి కాచిగూడ డివిజన్‌కు వచ్చిన శుభ సందర్భంగా సోమవారం కాలేరు వెంకటేశ్‌కు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భీష్మాదేవ్, కృష్ణాగౌడ్,బబ్లూసింగ్, ప్రతిభ,మహేందర్,బబ్బి, కిశోర్ పాల్గొన్నారు. -కాచిగూడ,డిసెంబర్ 18:

విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంకు..

నూతనంగా నియమితులైన రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంను సోమవారం రాష్ట్ర జూనియర్ కాలేజీల ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలరాజు,ప్రధాన కార్యదర్శి డాక్టర్ లక్ష్మయ్య గంగపుత్ర,హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు పర్వతాలుగౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.-కాచిగూడ,డిసెంబర్ 18:

ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతలు

ఊరేగించి ఇంటింటికీ పంపిణీ చేస్తున్న పూజ రాజు

అయోధ్యలోని భవ్య, దివ్య రామమందిరం వచ్చే నెల 22న ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ శ్రీ రాముడి ప్రత్యేక పూజలు అందుకున్న అక్షింతలను ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు లోయర్ ట్యాంక్‌బండ్‌లోని శివాలయానికి తీసుకువచ్చారు. శతాబ్దాలుగా ఎదురుచూస్తున్న హిందువుల ఆకాంక్ష నేరవేబోతున్న వేళ ప్రతి గడపకు శ్రీరాముని అంక్షింతలు చేర్చాలనే లక్ష్యంతో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో జనవరి 1 నుంచి 10 వరకు శ్రీరామ మందిరం అక్షింతల వితరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం ముషీరాబాద్ నియోజక వర్గం బీజేపీ ఇన్‌చార్జి పూస రాజు నేతృత్వంలో అంక్షింతలను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. బీజేపీ కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు మహేందర్ బాబు, విశ్వం, రాంరెడ్డి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. -కవాడిగూడ, డిసెంబర్ 18:

వీరభద్రస్వామి కల్యాణ మహోత్సవం

ఆధ్యాత్మికత చింతనతో ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్‌నాయక్ అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీ వీరభద్రస్వామి కల్యాణాన్ని వేద పండితుల మంత్రోత్సహాలతో వైభవంగా నిర్వహించారు. అధ్యక్షుడు షాబాద్ వెంకటేశ్,ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్లు, పండితులు, కొండూరు వినోద్‌కుమార్, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు. -కాచిగూడ,డిసెంబర్ 18:

ఆరోగ్య మహిళా పథకాన్ని వినియోగించుకోవాలి

కవాడిగూడ, డిసెంబర్ 18: ఆరోగ్య మహిళా పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకునేలా ఆశవర్కర్‌లు, అంగన్‌వాడీ టీచర్‌లు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని జిల్లా వైద్యాశాఖాధికారి డాక్టర్ వెంకటి సూచించారు. సోమవారం ముషీరాబాద్, భోలక్‌పూర్ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటి మాట్లాడుతూ ఆరోగ్య మహిళా, ప్రభుత్వ దవాఖానలలో డెలివరీ సంఖ్యను పెంచే విధంగా ఆశ వర్కర్లు ప్రభుత్వ దవాఖానల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ముషీరాబాద్, భోలక్‌పూర్ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ దీప్తి ప్రియాంక, డాక్టర్ మెహరూన్, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశవర్కర్‌లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి

లీనస్ సర్వీస్ ఆర్గనైజేషన్ సేవలు భేష్

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డా.త్రిపురణ వెంకటరత్నం, ఎల్ఎస్ఏ భాగ్యనగర్ అధ్యక్షురాలు విజేత

అంబర్‌పేట, డిసెంబర్ 18: లీనస్ సర్వీస్ ఆర్గనైజేషన్ డిస్ట్రిక్ట్ భాగ్యనగర్, టీఎస్-1 అధ్యక్షురాలు విజేత ఆధ్వర్యంలో చేసిన సేవలు బాగున్నాయని తెలంగాణ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ డా.త్రిపురణ వెంకటరత్నం అన్నారు. ఏడాది కాలంగా చేసిన సేవలను ఉటంకిస్తూ విజయోత్సవం పేర విద్యానగర్‌లోని దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభా ఆడిటోరియంలో సదస్సును నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా డా.త్రిపురణ వెంకటరత్నం హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లా భాగ్యనగర్-1 అధ్యక్షురాలిగా విజేత నిర్వహించిన సేవలను కొనియాడారు. తన పరిధిలోని 11 క్లబ్బులతో కలిసి అనేక రకాల సేవలను చేయడం అభినందనీయమన్నారు. ఏఐఎల్‌సీ అండ్ జీసీఎం పాస్ట్ ప్రెసిడెంట్ లీనస్ స్వర్ణలత, ప్రోగ్రాం చైర్‌పర్సన్ లీనస్ మీరా సురేశ్ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ మెంబర్లు, డిస్ట్రిక్ట్ మాజీ అధ్యక్షులు, 11 క్లబ్బుల సభ్యులు పాల్గొన్నారు. వివిధ రకాల సేవలు చేసిన వారిని సన్మానించి మెమోంటోలు అందజేశారు.

బీసీలు రాజకీయంగా ఎదగాలి

కాచిగూడ,డిసెంబర్ 18: దేశ జనాభాలో 75 కోట్ల మంది ఉన్న బీసీల రాజకీయ ప్రాతినిధ్యం 50 శాతానికిపైగా పెరుగాలని తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్‌పటేల్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం నింబోలి అడ్డా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్,అసెంబ్లీలో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం 14 శాతం దాటలేదని, దేశంలో 2600 బీసీ కులాలు ఉండగా అందులో 2520 కులాలు ఇప్పటి వరకు చట్ట సభలలోకి అడుగుపెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ఓబీసీ నేషనల్ కమిషన్‌కు చట్ట బద్ధత కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డాక్టర్ ప్రశాంత్ నిమ్‌కర్, ముత్యాల్‌రావు, కృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్‌పటేల్ గౌడ్

తైక్వాండో పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

గోల్నాక, డిసెంబర్ 18: రెండో కేటీఏ కప్ తైక్వాండో చాంపియన్ షిప్ పోటీల్లో అంబర్‌పేట కవితా తైక్వాండో అకాడమీకి చెందిన విద్యార్థులు తమ సత్తా చాటారు. అంబర్‌పేట శ్రీనివాసపురం కవితా తైక్వాండో అకాడమీలో సోమవారం నిర్వహించిన ఈ పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా అందులో పుమ్సీ, క్యొరిగి విభాగాల్లో కవితా తైక్వాండో అకాడమీకి చెందిన సుమారు వంద మంది విద్యారులు పాల్గొని 98 గోల్డ్, 98 సిల్వర్, 47 కాంస్యం పథకాలు సాధించారు.

శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో భక్తి శ్రద్ధలతో సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి పూజలు

చిక్కడపల్లి,డిసెంబర్18 ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని ప్రసిద్ధి గాంచిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం సోమవారం సుబ్రహ్మణ్య స్వామి వారి షష్ఠి పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దేవాలయంలో కార్యనిర్వహణ అధికారి లక్ష్మారెడ్డి పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు. నాయకులు వినయ్‌కుమార్, భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

యశ్వంత్‌పూర్ రైల్లో దొంగతనం

కాచిగూడ,డిసెంబర్ 18: యశ్వంత్‌పూర్ రైల్లో ప్రయాణిస్తున్న ప్రయాణిరాలి బంగారు అభరణాలు గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. నారాయణ్‌ఖేడ్ ప్రాంతానికి చెందిన రమేశ్‌రెడ్డి భార్య ప్రతిభభారతి ఆదివారం యశ్వంత్‌పూర్ రైల్లో కాచిగూడకు వస్తుండగా మార్గమద్య షాద్‌నగర్ రైల్వేస్టేషన్‌ల మద్య చూసుకునేసరికి బ్యాగులో ఉన్న 3.5 తులాల బంగారు అభరణాలు కన్పించలేదు. సోమవారం రాత్రి కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్‌రావు తెలిపారు.